ఆన్‌లైన్ ఆటలతో జీవితాలు ఛిద్రం



వివరాలు 02లో..


# కెరటం న్యూస్

( సామాన్యుడి ఆయుధం )

హైదరాబాద్
బుధవారం
06-03-2024

వెల రూ.4/-
సంపుటి: 272 సంచిక: 15
పేజీలు: 04

Editor: Vanam Nagaiah




# కొత్త ఏటీఎం తెలంగాణ: మోదీ

## బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య బలమైన అవినీతి బంధం..

- దోచుకోవడంలో రెండు పార్టీలూ కలిసే ఉన్నాయి..
- కాళేశ్వరం అవినీతిలో కాంగ్రెస్‌కూ పాత్ర
- వారసత్వ పార్టీలు అధికారంలో ఉంటే కుటుంబాలు బాగుపడ్డాయి.. రాష్ట్రాలు నాశనమయ్యాయి
- వాటి కుంభకోణాలను వెలికి తీస్తున్నాననే నా కుటుంబంపై దాడి చేస్తున్నారు
- పటాన్‌చెరు విజయ సంకల్ప సభలో మోదీ..
- ఎస్సీ వర్గీకరణకు సంపూర్ణ మద్దతని పునరుద్ఘాటన
- ఉజ్జయిని మహంకాళిని దర్శించుకున్న మోడీ
- ప్రధాని రాక సందర్భంగా సికింద్రాబాద్‌లో భారీ భద్రత

కెరటం న్యూస్,/సంగారెడ్డి-మార్చి 5:

కాంగ్రెస్‌కి తెలంగాణ కొత్త ఏటీఎంగా తయారైందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. రాష్ట్రాన్ని దోచుకోవడంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండూ పరస్పరం 'కవర్ ఫైర్' చేసుకుంటున్నాయని విమర్శించారు. 'కాంగ్రెస్, బీఆర్ఎస్ ఒకే నాణేనికి రెండు ముఖాలు. ఈ పార్టీల మధ్య బలమైన అవినీతి బంధం ఉంది. దీని గురించి ప్రపంచం అంతా తెలుసు. మీరు తిన్నారు.. మేం కూడా తింటాం అన్నట్టుగా రెండు పార్టీల తీరు ఉంది. బీఆర్ఎస్, కాంగ్రెస్ రెండిటిదీ ఒకే బాట.. అదే అబద్ధాలు.. దోపిడీ (ఝూట్.. లూట్)..' అంటూ మిగతా 2లో..





# బీఆర్ఎస్-బీఎస్పీ పొత్తు

సీఎం కేసీఆర్ ఇంటికెళ్లి పొత్తులపై ఆర్ఎస్‌పీ చర్చలు..

లోక్‌సభ ఎన్నికలల్లో పొత్తు ఖాయమని ఇరు పార్టీల నేతల ప్రకటన..

కెరటం న్యూస్, హైదరాబాద్-మార్చి 5:

తెలంగాణ రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటుచేసుకుంది. లోక్‌సభ ఎన్నికలకు బీఆర్ఎస్, బీఎస్పీ మధ్య పొత్తు కుదిరింది. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎసపై తీవ్రస్థాయిలో విమర్శలు చేసిన బీఎస్పీ అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్.. పార్లమెంటు ఎన్నికల్లో గులాబీ పార్టీతో కలిసి ప్రచారంలో పాల్గొననున్నారు. అయితే ఈ పొత్తు అంశం హఠాత్తుగా బయటపడినప్పటికీ.. గత కొద్ది మిగతా 2లో..



# 50 ఏళ్లకే 4వేల పెన్షన్..

- స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్ల పెంపు
- నామినేటెడ్ పదవుల్లో 34శాతం రిజర్వేషన్
- స్వయం ఉపాధికి ఐదేళ్లలో రూ.10వేల కోట్లు
- చట్టబద్ధ కులగణనతో శాశ్వత కులధ్రువీకరణ పత్రాలు అందచేత
- టిడిపి-జనసేన ఉమ్మడి బిసి డిక్లరేషన్ ప్రకటన

కెరటం న్యూస్, మంగళగిరి-మార్చి5:

బీసీల సమగ్రాభివృద్ధి, సామాజిక న్యాయం లక్ష్యంగా తెలుగుదేశం-జనసేన పార్టీలు ఉమ్మడిగా బీసీ డిక్లరేషన్‌ను ప్రకటించాయి. మంగళగిరిలో జయహో బీసీ పేరుతో నిర్వహించిన వేదికపై చంద్రబాబు, పవన్ కల్యాణ్ డిక్లరేషన్ మిగతా 2లో..

వివరాలు 02లో..

# విశాఖే రాజధాని

## ఎన్నికల తర్వాత ఇక్కడే సీఎంగా ప్రమాణం..



- విశాఖ విజన్ సదస్సులో సిఎం జగన్ సంచలన వ్యాఖ్యలు

కెరటం న్యూస్, విశాఖపట్టణం-మార్చి5:

విజన్ విశాఖ సదస్సులో సీఎం జగన్ మోహన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించిన తర్వాత వైజాగ్ నుంచే పాలన చేపడతామన్నారు. మళ్లీ గెలిచిన తర్వాత వైజాగ్‌లోనే ప్రమాణ స్వీకారం చేస్తానని అదే తన కమిట్‌మెంట్ అంటూ కామెంట్ చేశారు. విశాఖలో విజన్ విశాఖ సదస్సు ఆంధ్రప్రదేశ్ సీఎం జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఓ ప్రైవేటు హోటల్‌లో రెండు రోజుల పాటు కార్యక్రమం జరగనుంది. మొదటి రోజు సదస్సును ప్రారంభించిన సీఎం జగన్ వైజాగ్ వనరులను పారిశ్రామికవేత్తలకు వివరించారు. దేశంలోని మిగతా నగరాలతో పోల్చుకుంటే వైజాగ్ చాలా త్వరగా అభివృద్ధి చెందుతోందని తెలిపారు.. స్థిరత్వమైన ప్రభుత్వం ఉందని అభివృద్ధితో కూడిన సంక్షేమాన్ని ప్రజలకు అందిస్తున్నామని వివరించారు. అదే టైంలో వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తున్నట్టు వివరించారు. రాష్ట్రానికి విశాఖ చాలా ముఖ్యమైన బ్యాక్ బోన్‌గా ఉండబోతోందన్నారు. భవిష్యత్‌లో హైదరాబాద్ కంటే వైజాగ్ అభివడద్ధి చెందుతుందని జగన్ అభిప్రాయపడ్డారు. విభజనలో భాగంగా హైదరాబాద్ కోల్పోయామని దాని ప్రభావం నేటికీ ఉంటోందన్నారు. ఓవైపు అభివృద్ధిని కొనసాగిస్తూనే ముఖ్యమైన వ్యవసాయ రంగాన్ని కూడా ఉరకలు పెట్టిస్తున్నామన్నారు. మిగతా 2లో..



# బీజేపీ, బీఆర్ఎస్ కలిసే పోటీ

- అందుకే, బీజేపీ పోటీ చేసే స్థానాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులను ప్రకటించలేదు
- రాష్ట్రంలో 14 ఎంపీ సీట్లు గెలుస్తాం.. మా అన్నదమ్ములెవరూ పోటీ చేయరు
- అన్నారంలో నీళ్లు నింపిన తర్వాత ఊళ్లు కొట్టుకుపోతే బాధ్యత ఎవరిది!?
- ట్యాక్స్ పేయర్లకు రైతు భరోసా లేదు
- మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్ చిట్‌చాట్..

2



# అర్హులకు అన్యాయం

- ఒక్క యూనిట్ ఎక్కువ వచ్చినా మొత్తం బిల్లు వసూలు
- బిల్లింగ్ వ్యవస్థలో మార్పులు చేయాలి
- సీఎం రేవంత్ రెడ్డికి హరీష్ రావు బహిరంగ లేఖ

2

కమ్యూనిస్టు విప్లవ శక్తులు, వ్యక్తులను అఖిలభారత యునైటెడ్ పార్టీగా

# ఏకం చేయండి

- సిపిఐ ఎంఎల్ మాస్లైన్ కేంద్ర నాయకులు సంజయ్ సింగ్వీ పిలుపు




కాళేశ్వరం పేరుతో కేసీఆర్‌ను

# బద్నాం చేసే కుట్ర

- పిల్లర్లు కుంగితే రిపేరు చేసి నీళ్ళివ్వ వచ్చు కదా..
- బతుకమ్మ చీరలకు ఎందుకు ఆర్డర్ ఇవ్వడం లేదు
- బిఆర్ఎస్ సమావేశంలో కెటిఆర్ విమర్శలు



వివరాలు 02లో..

# మహబూబాబాద్ పార్లమెంటు సీటును అన్ని రాజకీయ పార్టీలు ఆదివాసి అభ్యర్థులకే కేటాయించాలి

**అఖిలపక్ష జాతీయ ఆదివాసీ ప్రజాసంఘాల జేఏసీ డిమాండ్**

**(కెరటం న్యూస్ మార్చి 5 దుమ్ముగూడెం)**

మహబూబాబాద్ పార్లమెంటు స్థానాన్ని అన్ని రాజకీయ పార్టీలు ఆదివాసి అభ్యర్థులకే కేటాయించాలని ఆదివాసి ప్రజాసంఘాల జేఏసీ నాయకులు డిమాండ్ చేశారు ఆదివాసి ప్రజాసంఘాల జేఏసీ నాయకులు మంగళవారం దుమ్ముగూడెం మండలం చెరు పల్లి కొత్తపల్లి కోయ పురం మారాయి గూడెం భీమవరం లచ్చిగూడెం ఆర్లగూడెం గూడెం చిన్నారుల గూడెం కాటాయగూడెం గ్రామాలలో విస్తృతంగా పర్యటించి కరపత్రాలను పంచుతూ ఆదివాసీలకు వివరిస్తున్నారు గడిచిన పదేళ్ల కాలంలో మహబూబాబాద్ పార్లమెంటు సీటును అన్ని రాజకీయ పార్టీలు వలస లంబాడి సామాజిక



వర్గానికి కట్టబెడుతున్నారే తప్ప నిజమైన ఆదివాసీలకు ఇవ్వకుండా తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. అఖిలపక్ష జాతీయ ఆదివాసి ప్రజాసంఘాల జేఏసీ పిలుపుమేరకు భద్రాచలం నియోజకవర్గం వర్గ పరిధిలో గల ఆదివాసి గ్రామాలను సందర్శిస్తూ చైతన్యం చేస్తూ వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో వలస లంబాడి సామాజిక వర్గానికి సీటు కేటాయిస్తే ఆదివాసీలు ఆ అభ్యర్థులను ఓడ కొట్టడానికి సిద్ధంగా ఉండాలని ప్రజలను చైతన్యం చేస్తూ కార్యక్రమం చేపడుతున్నట్లు అందులో భాగంగానే అన్ని రాజకీయ పార్టీలు పునరాలోచన చేసి ఆదివాసీలో ఓటు బ్యాంకు ఎక్కువ ఉన్నందున తెలంగాణాలో ఆదివాసీలకు ముందు ప్రాధాన్యత ఇచ్చి వారికి న్యాయం చేయాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు అన్ని రాజకీయ పార్టీలలో సామాజిక న్యాయం కొర వడిందని రాజ్యాంగ బద్ధమైన ఆదివాసీలకు ఎస్టి రిజర్వుడు స్థానాల్లో ఇవ్వకుండా డి నోటిఫైడ్ కింద వచ్చిన వలసవాదులకు టికెట్ కేటాయించడంలో పార్టీలు యొక్క వైఖరి ఏమిటని ప్రశ్నించారు భద్రాచలం పినపాక ఇల్లెందు ములుగు అసెంబ్లీ స్థానాలలో ఆదివాసులు ముక్తి కంఠంతో లంబాడీలకు సీటు ఇస్తే సిత్తు సిత్తుగా ఓడిస్తామని ప్రజలతో శపథం చేయించారు ఈ కార్యక్రమంలో అఖిలపక్ష జేఏసీ సంఘాల ప్రతినిధులు పాయం సత్యనారాయణ. కోడి సంతి సోయం శుక్రం కాటెబోయిన సాయి శ్యామల వెంకటేష్ కొర్స జగదీష్ పెనుబల్లి వెంకటేష్ సోందే చిన్నక్క. తదితరులు పాల్గొన్నారు

## ప్రొఫెసర్ సాయిబాబా పైన పెట్టిన కేసులను కొట్టివేసిన కోర్ట్

- హర్షం వ్యక్తం చేసిన సిపిఎం జిల్లా కమిటీ

**ఖమ్మం, మార్చి 5, కెరటం న్యూస్**

ప్రొఫెసర్ సాయిబాబా 7 సంవత్సరాలకు పైగా జైలు జీవితంలో నరకయాతన పడినాడు. వికలాంగుడైన సాయిబాబాకు బెయిల్ ఇవ్వకుండా కేంద్రంలో వున్న బిజెపి ప్రభుత్వం అనేక ఇబ్బందులకు గురిచేసింది. చివరికి కేంద్ర ప్రభుత్వం చేసిన కుట్ర ఓడింది. న్యాయం గెలిచింది. సాయిబాబాతో పాటు మరో నలుగురికి మంగళవారం న్యాయస్థానం నిర్ధోషులని తీర్పునివ్వటం పట్ల సిపిఎం ఖమ్మం జిల్లా కమిటి హర్షం వ్యక్తం చేసింది. ఈ తీర్పు నేపథ్యంలో సిపిఎం పార్టీ రాష్ట్ర కమిటి సభ్యులు పొన్నం వెంకటేశ్వరరావు, యర్రా శ్రీకాంత్‌లు మాట్లాడుతూ బాబాల ముసుగులో అనేక మోసాలు చేస్తూ పోలీసులకు లొంగిన దేరా బాబాలకు సైతం పెరోల్ బెయిల్ మంజూరు చేసిన కేంద్ర బిజెపి ప్రభుత్వం వికలాంగుడైన సాయిబాబాకు కనీసం పెరోల్ మంజూరు చేయకపోవటాన్ని



సిపిఎం తీవ్రంగా ఖండిస్తుంది. ప్రస్తుతం న్యాయస్థానం ఆయన యొక్క పరిస్థితులు గమనించి వారిపైన మోపిన అక్రమ కేసులను కొట్టివేసి కోర్టు నిర్ధోషిగా తీర్పు చెప్పటం ప్రజాస్వామ్యంలో గొప్ప విషయం. న్యాయం కోసం జరిపిన పోరాటంలో ప్రొఫెసర్ సాయిబాబా విజయం సాధించారు. అందుకే అంటారేమో పోరాడితే పోయేదేమీ లేదు, బానిస సంకెళ్ళు తప్ప అని. ఆయన విడుదల న్యాయ వ్యవస్థ మీద నమ్మకాన్ని పెంచిందని, చివరికి న్యాయమే గెలుస్తుందనే విశ్వాసాన్ని కలిగించిందని, వృధా అయిన కాలం తిరిగి రాకపోయినా ఆయన చేసిన న్యాయపోరాటం ఎందరికో స్ఫూర్తిదాయకం అని అన్నారు.

### అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినాన్ని ఘనంగా

## జరుపుకుందాం : మావోయిస్టు చర్ల

**శబరి ఏరియా కమిటీ పిలుపు**

**కెరటం న్యూస్ మార్చి 5 దుమ్ముగూడెం**

మార్చి 8న 114వ అంతర్జాతీయ శ్రామిక మహిళ పోరాట దినాన్ని ఘనంగా జరుపుకుందామని పేర్కొంటూ భారత కమ్యూనిస్టు పార్టీ (మావోయిస్టు) చర్ల, శబరి పేరుతో మంగళవారం మావోయిస్టులు లేకన విడుదల చేశారు మార్చి 8 అంటేనే ప్రపంచంలో ఉన్న పీడిత మహిళలకు ఒక ప్రేరణ దోమకమైన సంతోషకరమైన రోజు అని ఈనాటి మహిళలు ఉద్యమం స్వేచ్ఛ సమానత్వం అణిచివేతకు కారణమైన పెట్టుబడిదారీ ఉత్పత్తి విదానం నుండి ఉద్భవించి%శీ%దని వేల మంది మహిళలు బూర్జువ వర్గ వారసత్వానికి వ్యతిరేకంగా మహిళలకు పని గంటలు తగ్గింపు ఓటు హక్కు కావాలని బయటికి వచ్చి నినదించి పోరాడిన రోజు అని ప్రపంచవ్యాప్తంగా మహిళలు శ్రామికులు ఏకమై విజయం సాధించిన రోజు అని పేర్కొన్నారు మార్చి 8 అంతర్జాతీయ శ్రామిక మహిళా పోరాట దినాన్ని మణిపూర్ మహిళలపై జరిగిన అమాననియ దాడులకు పితృ స్వామిక భావజాలాన్ని పెంచి పోషిస్తున్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుదామని లేఖలో పిలుపునిచ్చారు కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక కులం మతం జాతి పేరుతో మహిళలను ప్రజలను విడదీసి వారిపై దాడులు తీవ్రం అయ్యేటట్లు చేస్తుందని హిందుత్వం మహిళలపై ఒత్తిడి పెంచుతూ బ్రాహ్మణ భావజాలానికి లోబడి జీవితం గడపాలని చెబుతోందని పేర్కొన్నారు హిందూ రాజ్యం స్థాపించడం కోసం మైనారిటీ ఆదివాసి దళిత మహిళలపై అత్యాచారం చేయడం అనే దాన్ని ఒక ఆయుధంగా ఉపయోగిస్తున్నారని 2002 లో గుజరాత్ లో మహిళలపై జరిగిన దారుణం ఇప్పుడు మణిపూర్ మహిళలపై జరగడం చూస్తున్నామని హిందుత్వ ఫాసిజం స్థాపించడం కోసం పితృ స్వామిక సమాజం మహిళలను మతం సంస్కృతి పేరుతో అణచి ఉంచుతుందని లేఖలో పేర్కొన్నారు. ఈ సమస్యలపై పోరాటానికి కార్మికులు రైతులు ఉపాధ్యాయులు ఆదివాసీలు దళితులు మైనారిటీలు మహిళలు విద్యార్థులు నిరుద్యోగులు అందరూ కలిసి పోరాడాలని స్త్రీ పురుష సమానత్వాన్ని సాధించుకుందాం, స్త్రీ విముక్తికై పోరు బాటలో నడుద్దాం శ్రమ విముక్తి లేనిదే స్త్రీ విముక్తి లేదు అనే నినాదాలతో చర్ల శబరి ఏరియా కమిటీ కార్యదర్శి కామ్రేడ్ అరుణ పేరుతో లేఖను విడుదల చేశారు



## సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి

- రూలింగ్ వన్ టివి న్యూస్ క్యాలెండర్ ఆవిష్కరణ
- రాష్ట్ర రెవెన్యూ, సమాచార పౌర సంబంధాల శాఖమంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**(ఖమ్మం టౌన్, కెరటం న్యూస్)**

ప్రజలకు ప్రభుత్వానికి వారధి లాగా మీడియా ప్రముఖ పాత్ర పోషిస్తుందని, ఆ దిశగా వార్తాప్రసారాలు ఉండాలని, ఇటు ప్రభుత్వంతో, ప్రజలతో మీడియా మన్ననాలు పొందాలని రాష్ట్ర రెవెన్యూ సమాచార, పౌర సంబంధాల శాఖమాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. ఖమ్మం నగరంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో రూలింగ్ వన్ టివి న్యూస్ క్యాలెండర్ ను మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించి మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలలోకి ఎప్పటికప్పుడు తీసుకెళ్లి ఆరు గ్యారెంటీల పథకాలను ప్రజలకు అర్థమయ్యే విధంగా తెలియజేబుతూ.. పథకాలు అమలు జరుగుతున్న తీరు తెన్నులు , పథకాలు అర్హులకు అ%శీ%దేవిధంగా రూలింగ్ వన్ టీవి న్యూస్ వార్తా ప్రసారాలు ఉండాలని మంత్రి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రూలింగ్ వన్ టీవీ న్యూస్ మేనేజింగ్ డైరెక్టర్, అండ్ స్టేట్ బ్యూరో ఇన్ చార్జ్, టీ యూ డబ్ల్యూ జే (టీ జే ఎఫ్) ఎలక్ట్రానిక్ మీడియా ఖమ్మం జిల్లా అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ ఎస్.కె. జానిపాషా, మౌలానా, ఆబిద్, గౌస్, అహ్మద్, జాఫర్, సమీర్ అన్వర్, రహీం తదితరులు పాల్గొన్నారు.



## రైతు రుణాలపై సమీక్ష

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్**

రాబోయే ఆర్థిక సంవత్సరము 2024-25 నకు గాను రైతులకు మంజూరు చేయు రుణముల యొక్క స్కేల్ ఆఫ్ ఫైనాన్స్ ను నిర్ణయించుటకు గాను మంగళవారం ఖమ్మం కలెక్టరేట్ నందు జాయింట్ కలెక్టర్ మధుసూదన్ నాయక్ అధ్యక్షతన జరిగిన (డిస్టిక్ లెవెల్ టెక్నికల్ కమిటీ) మీటింగ్ నందు ఉమ్మడి ఖమ్మం జిల్లా డీసీసీబీ చైర్మన్ మరియు రాష్ట్ర సహకార అపెక్స్ బ్యాంక్ డైరెక్టర్ దొండపాటి వెంకటేశ్వర రావు గారు, బ్యాంక్ సీఈఓ అబీద్ ఉర్ రహమాన్ గారు, బ్యాంక్ అధికారులు, రైతులు, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల అధ్యక్షులు, డిపార్ట్మెంటల్ హెడ్స్ పాల్గొనడం జరిగినది.

### వైద్యులు అందుబాటులో ఉండి, రోగులకు

## మెరుగైన సేవలు అందించాలి

**మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**కెరటం న్యూస్ ఖమ్మం, మార్చి 5)**

వైద్యులు అందుబాటులో ఉండి, రోగులకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర రెవిన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మంత్రి, ఖమ్మం రూరల్ మండలంలోని తెల్దారుపల్లి లో రూ. 20 లక్షల వ్యయంతో నిర్మించిన ప్రాధమిక ఆరోగ్య ఉపకేంద్ర నూతన భవనానికి ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వం విద్య, వైద్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ పెట్టిందన్నారు. పేదవారికి మంచి వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ సంకల్పమన్నారు. సంక్షేమంతో పాటు



అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందన్నారు. పేదవానికి భరోసా ఇవ్వాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని, ప్రభుత్వ ఆస్పత్రులపై ప్రజలకు నమ్మకం కలిగించాలని అన్నారు. అర్ధరాత్రి ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్లు ఉంటారని, వైద్యం అందుతుందనే భరోసా ప్రజలకు ఇవ్వాలని అన్నారు. ప్రజల అభీష్టం మేరకు ఇందిరమ్మ రాజ్యం, ప్రజా ప్రభుత్వం ఏర్పడిందన్నారు. అభయహస్తం క్రింద ఇచ్చిన 6 గ్యారంటీల్లో ఇప్పటికే 4 గ్యారంటీలు ప్రజల గుమ్మంకు చేర్చామన్నారు. ఈ నెల 11న భద్రాచలం శ్రీరాముల వారి సన్నిధిలో 5వ గ్యారంటీ ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వబోతున్నట్లు ఆయన తెలిపారు. ఇచ్చిన ప్రతి మాటను తూ.చ. తప్పకుండా ప్రజలకు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పీఆర్ ఎస్ఇ చంద్రమౌళి, ఎస్డీపివో నీలోహన, ఖమ్మం రూరల్ ఎంపిపి బెల్లం ఉమ, అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాటిచ్చారు..తీవ్ర సమస్య తీర్చారు

- మంత్రి పొంగులేటి చొరవతో కైకొండాయిగూడెంలో డ్రెయినేజీ తిప్పలకు పరిష్కారం

**(ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ ప్రతినిధి)**

మంత్రి పొంగులేటి మాటిచ్చారంటే ఆ పని పూర్తవ్వాల్సిందే. అందుకు కైకొండాయిగూడెం ఘటన ఓ చిన్న ఉదాహరణ. రాష్ట్రరెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా జనవరి 31వ తేదీన కైకొండాయిగూడెం (ఒకటో డివిజన్)లోని గణేష్ టౌన్షిప్ ప్రాంతాన్ని సందర్శించారు. ఆ ప్రాంతంలో కలియ తిరిగి.. స్థానికులతో ముచ్చటించగా.. గణేష్ టౌన్షిప్ ప్రాంతంలో మురుగు సమస్యను విన్నవించారు. దీంతో స్పందించి ఆయన సంబంధిత మున్సిపల్ అధికారులను ఆదేశించడంతో సత్వర చర్యలు



చేపట్టారు. పొక్లెయిన్ ద్వారా కొత్తగా సైడ్ కాల్వ తవ్వించారు.



పూడుకుపోయిన పాత డ్రేయినేజీలో మురుగు తొలగించే పనులు పూర్తి చేయించారు. దీంతో చాలా కాలంగా పెండింగ్లో ఉన్న ఈ సమస్యకు పరిష్కారం లభించిందని ఆ ప్రాంతవాసులు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు గణేష్ టౌన్షిప్ అధ్యక్షులు రాజేంద్రప్రసాద్, విహార అపార్ట్మెంట్ కార్యదర్శి గంగాధర్, స్థానికులు మంత్రి పొంగులేటికి తమ కృతజ్ఞతలు తెలిపారు.

## శెట్టిని పరామర్శించిన మంత్రి పొంగులేటి

**(ఖమ్మం టౌన్, కెరటం న్యూస్)**

ప్రమాదవశాత్తు గాయపడి ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న కాంగ్రెస్ నాయకులు శెట్టి రంగారావును రెవెన్యూ సమాచార-పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. రంగారావు ఇటీవల ప్రమాదవశాత్తు గాయపడి శస్త్రచికిత్స అనంతరం ఖమ్మం రాపర్తి నగర్ లోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మంగళవారం ఉదయం శెట్టి ఇంటికి వెళ్లి పరామర్శించి, ప్రమాదం జరిగిన తీరు గురించి, యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. శెట్టి ఇంటికి మంత్రి శ్రీనివాస్ రెడ్డి వచ్చిన సందర్భంగా ఆయన వెంట మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు మువ్వా విజయ్ బాబు, రాయల నాగేశ్వరరావు, స్వర్ణకుమారి, బొర్రా రాజశేఖర్, సీపీఐ నాయకులు శింగు నర్సింగరావు, పోటు కళావతి, సీపీఎం ఏర్రా శ్రీకాంత్, వై. విక్రమ్, నర్రా రమేష్ తదితరులు ఉన్నారు. అలాగే, కాంగ్రెస్ ఖమ్మం 58వ డివిజన్ నాయకులు నల్లమల వేణు, సోమిరెడ్డి ఉపేందర్ రెడ్డి, కొప్పుల చంద్రశేఖర్, బోడ వీరన్న, కూసుపూడి శ్రీనివాస్ రావు తదితరులు మంత్రి శ్రీనివాస్ రెడ్డితో ఉన్నారు.

## కుంజ బొజ్జి, సున్నం రాజయ్య, గుమ్మడి నరసయ్యల వారసత్వాన్ని కొనసాగిద్దాం అంటూ ఫ్లెక్సీ ఏర్పాటు

**కెరటం న్యూస్ మార్చి 5 దుమ్ముగూడెం**

ఎర్రజెండా పార్టీలలో ఎమ్మెల్యేలుగా గెలిచి ఎటువంటి ప్రలోభాలకు గురికాకుండా పార్టీలు మారకుండా తాము నమ్మిన సిద్ధాంతాన్ని పార్టీని వీడకుండా తుది శ్వాస విడిచే వరకు వికాస్ అయిన నాయకులుగా ఉన్న అమర జీవులు భద్రాచలం నియోజకవర్గం లో మూడుసార్లు ఎమ్మెల్యేలుగా గెలిచిన కామ్రేడ్ కుంజ బొజ్జి సున్నం రాజయ్య లు ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్యల వారసత్వాన్ని కొనసాగిద్దామని దుమ్ముగూడెం మండలం ములకపాడు సెంటర్లో ఫ్లెక్సీ వెలిసింది గెలిపించిన కార్యకర్తలను అవమానించి నేలన చేసే విధంగా పార్టీలు మారే విధానాన్ని దయవుంచి మన నియోజకవర్గానికి తీసుకురాకండి , ప్రజల నిర్ణయాన్ని కార్యకర్తల శ్రమను నాయకుల తెగింపుని తక్కువగా చూసి మీ దారి చూసుకోవడం హేయమైన విషయం, కేవలం మీ వ్యక్తిగత విషయం కాదు మన జాతి నమ్మకం. నీతి నిజాయితీల నమ్మకం మీద ప్రభావితం చేస్తుందని , ఇప్పుడు చైతన్యం పొంది అన్ని రంగాలలో ముందుకు వెళుతున్న మన వర్గం ప్రజల మీద నమ్మకం కోల్పోయే విధంగా దీని పరిణామాలు ఉండబోతున్నాయని ఫ్లెక్సీలో పేర్కొన్నారు ఆదివాసీల పేరుతో ఈ ఫ్లెక్సీ మంగావారం వెలియగా ప్రస్తుతం ఈ ఫ్లెక్సీ పెద్ద చర్చనీయాంసంగా మారింది భద్రాచలం ఎమ్మెల్యే డాక్టర్ తెల్లం వెంకట్రావు ఇటీవల కొద్ది రోజుల క్రితం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కుటుంబ సమేతంగా కలవగా పార్టీ మారతాడు అన్న వదంతులు గుప్పుమన్నాయి ఈ నేపథ్యంలో ఈ ఫ్లెక్సీ వెలిసి ఉంటుందని పలువురు గుసగుసలాడుకుంటున్నారు



## మహమ్మద్ ప్రవక్త బోధనలు విస్తృత ప్రచారం చేయాలి

**ముస్లిం మైనారిటీ జిల్లా కాంగ్రెస్ నాయకులు జిలానిపాష**

**కెరటం న్యూస్- నేలకొండపల్లి 5)**

మహమ్మద్ ప్రవక్త బోధనలను విస్తృతంగా ప్రచారం చేయాలని ముస్లిం మైనారిటీ జిల్లా కాంగ్రెస్ నాయకులు జిలానిపాషా పిలుపునిచ్చారు. మంగళవారం నేలకొండపల్లిలోని నూతనంగా ఎన్నికైన జమామస్జిద్ కమిటీ ప్రెసిడెంట్ మహబ్అలీ, వైస్ ప్రెసిడెంట్ సుభాన్, సెక్రటరీ సొందు, ట్రజరర్ పాష కమిటీ సభ్యులను కలిసి వారికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం ముస్లింలు ఎదుర్కొంటున్న అనేక సమస్యలను పరిష్కరించడంలో విఫలమైందన్నారు. నేడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో ముస్లింలకు న్యాయం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఖమ్మం పట్టణంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం నూతనంగా నిర్మించనున్న షాదీఖానాకు శంకుస్థాపన చేసి పూర్తిగా వదిలేసిందన్నారు. ఈ నేపథ్యంలో ముస్లిం మైనారిటీ జిల్లా కమిటీ తరఫున రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి షాదిఖానా నిర్మాణానికి నిధులు మంజూరు చేయించి తిరిగి శంకుస్థాపన చేయిస్తామని తెలిపారు. ముస్లింలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు సాగాలన్నారు. మహమ్మద్ ప్రవక్త బోధనలు ప్రచారంతోపాటు ఆచార వ్యవహారాలను ముస్లిం ప్రజలకు తెలియజేయాలన్నారు. ప్రతి ముస్లిమ్ రోజు ఐదు పూటలు నమాజ్ చేసే విధంగా చైతన్యవంతం చేయాలన్నారు.



## మానసిక వికలాంగునికి రూ. 25 వేల ఆర్థిక సహాయం

**(ఖమ్మం కెరటం న్యూస్)**

లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అధ్యక్షతన జనరల్ బాడీ సమావేశము నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా జిల్లా గవర్నర్ సిహెచ్.వి .శివప్రసాద్ పాల్గొని గత ఎనిమిది నెలలుగా 317 సేవా కార్యక్రమాలు చేయడం ఆనందదాయకమని క్లబ్ చేస్తున్న సేవలను కొనియాడినారు. జిల్లాలో ఉన్న క్లబ్బులలో రూరల్ క్లబ్ గా జిల్లా స్థాయిలో మల్టిపుల్లో అంతర్జాతీయ స్థాయిలో ఒక ప్రత్యేకమైన గుర్తింపును లయన్స్ క్లబ్ వైరా తెచ్చుకున్నదని ఆయన తెలిపారు. సందర్భాన్ని పురస్కరించుకొని లిబస్వాపురానికి చెందిన నిరుపేద మహిళ కురువెళ్ళ మీనా కు భర్త హరికృష్ణ వికలాంగుడు కుమారుడు సాయి ఫణీంద్ర ఆకస్మికంగా వచ్చిన మానసిక వికలాంగత్వంతో ఖమ్మంలోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతు పొలము ఇల్లు అమ్ముకొని ఉండటానికి ఇల్లు కూడా లేనటువంటి పరిస్థితుల్లో రేకులతో షెడ్డు ఏర్పాటు చేసుకొని గోడ ఏర్పాటు చేసుకునే స్తోమత లేక చుట్టూత పచ్చని గుడ్డలు కట్టుకొని లయన్స్ క్లబ్ వైరా వారిని సంప్రదించగా క్లబ్బు సభ్యుల యొక్క సహకారంతో అప్పటికప్పుడు 25 వేల రూపాయలు సమీకరించి జిల్లా గవర్నర్ చేతుల మీదుగా అందజేసినారు. వీడీజీ 2 నంబూరు మధు మాట్లాడుతూ భవిష్యత్తులో పర్మినెంట్ ప్రాజెక్టు చేసే విధంగా అందరం కృషి చేయాలని క్లబ్ యొక్క ఉన్నతికి ప్రతి ఒక్కరు సహకరిస్తున్నారని ఆయన తెలియజేసినారు ఫాస్ట్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ కాపా మురళీకృష్ణ మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా పనిచేసిన వారంతా క్లబ్ ను ఉన్నత స్థానంలో నిలిపే విధంగా కృషి చేసినారని ఆయన తెలియజేసినారు. కార్యక్రమంలో కోశాధికారి చింతలపూడి వెంకటేశ్వరరావు, జీఎంటీ సీ ఓ - ఆర్డినేటర్ యు.శ్యాం బాబు, రీజియన్ చైర్మన్ లగడపాటి ప్రభాకర్, చింత నిప్పు వెంకటయ్య, చింతోజు నాగేశ్వరరావు, నంబూరు విజయ రాణి, సీత, గజ్జల కృష్ణమూర్తి, నూకల శ్రీనివాసరావు, నంబూరు శ్రీనివాసరావు, మాదినేని సునీత, నంబూరు రామారావు , వై. బుచ్చి రామారావు, నాళ్ళ నాగేశ్వరరావు, మరికంటి రాంగోపాల్, మిట్టపల్లి రమణ జి.రామకృష్ణ శీలం పిచ్చిరెడ్డి, మిట్టపల్లి నాగి, కట్ల సురేష్, పితాని సత్యనారాయణ, తాడికొండ రాము, పులి కృష్ణార్జునరావ్, కొల్లా రాంబాబు, మిట్టపల్లి సత్యం బాబు, గజ్జల మణి, గద్దె నీరజ, కన్యదారి హనుమాయమ్మ ,కాటేపల్లి రామకృష్ణ, దావులూరి నాగేశ్వరరావు ,వనమా చిన్ని, ఐలూరి మోహన్ రెడ్డి, బండారుపల్లి రవి, బంధుమిత్రులు ఆఫీస్ సిబ్బంది తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసినారు.

## అర్హులైన పేదలందరికీ సంక్షేమ ఫలాలు

# విద్యా వైద్యానికి అధిక ప్రాధాన్యత

**మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి**

**కెరటం న్యూస్-నేలకొండపల్లి 5**

నేలకొండపల్లి బౌద్ధ స్తూపాన్ని పర్యాటక ప్రదేశంగా అభివృద్ధి చేసి విశ్వవ్యాప్తంగా ప్రాచుర్యం కల్పించాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వివిధ గ్రామాలలో జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్ తో కలిసి ఆయన విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా వివిధ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆయన ప్రారంభోత్సవాలు, శంకుస్థాపనలు చేశారు. తొలుత నేలకొండపల్లి గ్రామ సమీపంలోని దక్షిణ భారతదేశంలోనే అతిపెద్దదైన బౌద్ధ స్తూపాన్ని ఆయన సందర్శించారు. బౌద్ధ స్తూపం చుట్టూ కలియ తిరుగుతూ దాని విశిష్టత గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. 8 ఎకరాల విస్తీర్ణంలో ఉన్న బౌద్ధ స్తూపం ప్రాంగణంలో ఎక్కడ ఏ విధమైన పనులు చేయాలో అధికారులు కార్యాచరణ సిద్ధం చేయాలన్నారు. బౌద్ధ స్తూపం మార్గం చూపిస్తూ మంచి డిజైన్ తో బోర్డులు అన్ని దిక్కులలో ఏర్పాటు చేయాలని చెప్పారు. కోటి రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న విడిది కేంద్రం నిర్మాణ పనులు పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. అనంతరం



ముజ్జుగూడెం గ్రామంలో 16 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న పశు వైద్యశాల భవన నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. నేలకొండపల్లిలో 53.60 లక్షల రూపాయల వ్యయంతో నూతనంగా నిర్మించనున్న గ్రంథాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. తిరుమలాపురం గ్రామంలో 20 లక్షల రూపాయలు వేయంతో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అదే గ్రామానికి చెందిన భూక్య బిక్షాలు భూక్య భాగ్య ఇళ్లకు వెళ్లి గృహ జ్యోతి పథకం కింద 200 యూనిట్ల ఉచిత కరెంటు జీరో బిల్లును తీసి స్వయంగా అందజేశారు. నేలకొండపల్లిలోని ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల 12 కోట్ల రూపాయలు ఖర్చుతో నూతనంగా నిర్మించిన అదనపు వసతులు వసతిగృహం సముదాయాలను ఆయన ప్రారంభించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ ప్రజలు కోరుకున్న విధంగా ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన పేదలందరికీ అభివృద్ధి సంక్షేమ పథకాలు అందే విధంగా కృషి చేస్తుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన 48 గంటలలోనే ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలలో రెండు గ్యారెంటీలను అమలు చేశామని చెప్పారు. 18 కోట్ల మంది ఆడబిడ్డలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించినట్లు తెలిపారు. ఈనెల 11వ తేదీన భద్రాచలంలో ని రామయ్య సన్నిధిలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రారంభిస్తారని చెప్పారు. మొదటి విడతగా ఇండ్ల స్థలాలు ఉన్నవారికి ఇంటి నిర్మాణం కోసం 5 లక్షల రూపాయలు చొప్పున నియోజకవర్గానికి 3,500 ఇల్లు మంజూరు చేస్తామని చెప్పారు. నేలకొండపల్లి మోడల్ డిగ్రీ కళాశాలను రాష్ట్రంలో ఉత్తమ డిగ్రీ కళాశాలగా తీర్చిదిద్దనున్నట్లు ఆయన చెప్పారు. స్థానిక సమస్యలను వీలైనంతవరకు పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టిపిసిసి సభ్యులు రాయల నాగేశ్వరరావు, పురావస్తు శాఖ ఏడి నర్సింగు నాయక్, జిల్లా పర్యటక శాఖ అధికారి సుమన్ చక్రవర్తి, జిల్లా ఉపాధి కల్పనాధికారి కే శ్రీ రామ్, జిల్లా పంచాయతీ అధికారి హరికిషన్, జిల్లా గ్రంథాలయ కార్యదర్శి మంజువాణి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి వేణు మనోహర్, విద్యుత్ శాఖ ఎస్ ఈ సురేందర్, పిఆర్ ఎస్ ఈ చంద్రమౌళి, ఆర్ అండ్ బి ఎస్ ఈ శాంప్రసాద్, ఎంపీపీ వజ్జా రమ్య, ఎంపీడీవో ఎం ఎర్రయ్య, తాసిల్దార్ టీ గౌరీ శంకర్, ఆర్ ఐ మధుసూదన్, పశువైద్యాధికారి దేశబోయిన అరుణకుమారి, గ్రంథాలయ అధికారి భూక్య బాలు, ట్రాన్స్కో ఏఈ కె రామారావు, నేలకొండపల్లి ఎంపీటీసీ బొడ్డు బొందయ్య, దోస్పాటి కల్పన, కోరట్లగూడెం, ముజ్జుగూడెం ఎంపీటీసీలు రేగూరి వాసవి, మేళ్లచెరువు అరుణ, జిల్లా మండల కాంగ్రెస్ నాయకులు స్వర్ణకుమారి, శాఖమూరి రమేష్, వెన్నపూసల సీతారాములు, వంగవీటి నాగేశ్వరరావు, మామిడి వెంకన్న, వేగినాటి లక్ష్మీ నరసయ్య, కొమ్మూరి నరేష్ బచ్చలకూరి నాగరాజు, కడియాల నరేష్ పాల్గొన్నారు.

## వేసవిలో తాగునీటి ఎద్దడిని నివారించేందుకు

# ముందస్తు ప్రణాళికతో సిద్ధంగా ఉండాలి

- మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు

**కెరటం న్యూస్- ఖమ్మం 5**

మంగళవారం నూతన కలెక్టరేట్ సమావేశ మంది రంలో జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్తో కలిసి జిల్లాలో నీటి ఎద్దడి నివారణకు చేపట్టవలసిన ముందస్తు చర్యలపై రెవెన్యూ, ఇర్రిగేషన్, పబ్లిక్ హెల్త్, మిషన్ భగీరథ, పోలీసు అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లా డుతూ జిల్లాలో నీటి వన రుల లభ్యత వినియో గంపై సంబంధిత శాఖల సమన్వయంతో పటిష్ట ప్రణాళికతో పర్యవేక్షణ చేయాలన్నారు. పాలేరు, వైరా, లకారం, లంకపల్లి జలాశాయాలలో లభ్యత, వచ్చే నాలుగు నెలలకు సరిపడా కావాల్సిన నీటి లభ్యతకు ముందస్తు చర్యలు చేపట్టాలన్నారు. బేతుపల్లి, బోడేపూడి సుజలాంసఫలం, భగీరథ ఎన్ఎస్పి ద్వారా నీటిని సమకూర్చుకుంటే భూగర్భ జలాలు పెరగడంతో పాటు బోర్లు, బావుల్లో గ్రావి టీ పెరుగుతుందని తద్వారా వర్షాభావ పరిస్థితుల దృష్ట్యా నీటి కొరతను అదిగమించవచ్చన్నారు. మిషన్ భగీరథతో పాటు ఇతర నీటి లభ్యతకు చర్యలు చేపట్టాలన్నారు. 50 శాతం గ్రౌండ్ వాటర్ను సమకూర్చుకునే విధంగా చర్యలు చేపట్టా లన్నారు. జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ మాట్లాడుతూ గౌరవ మంత్రివర్యుల సూచనల ప్రకారం నీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని, తాగునీటి లభ్యత, విని యోగంపై సమీక్షా సమావేశాలు నిర్వహించి ఎప్పటికప్పుడు చర్యలు చేపట్టడం జరుగుతు ందన్నారు. దనావాయి గూడెంలో ఫిల్టర్ బెడ్స్తో పాటు లకారంలో 5 ఎంఎల్డి ఫిల్టర్ బెడ్స్ ద్వారా నగరంలో సరఫరా చేయడం జరుగుతుం దన్నారు. మిషన్ భగీరథ ఇన్టేక్ వెల్ ద్వారా రోజువారి వినయోగంకు కావాల్సిన నీటి లభ్యతపై ఎప్పటి కప్పుడు పర్యవేక్షించడం జరుగుతుందని, జలాశ యాలతో పాటు గ్రామాలలో ఉన్న బోర్లను పునరు ద్ధరించడం జరిగిందని, రోజువారి వినియో గంకు .013 టిఎంసీ అవసరమవుతుందని ఏప్రిల్ 1 నాటికి 1 టింఎసి నీటిని సమకూర్చుకున్నట్లయితే వచ్చే నాలుగు నెలల వరకు సప్లయి చేసేందుకు ఇబ్బందులుండవన్నారు. కార్పోరేషన్ పరిధిలో 33 ఎంఎల్డి సప్లయి చేసే వారమని, మరో 5 ఎంఎల్డి పెంచడం జరిగిందని, ఇప్పటి వరకు 4 మోటార్లు రన్నవుతున్నాయని మరో మోటారును కూడా సిద్ధం చేయడం జరిగిందని 5 మోటార్ల ద్వారా నీటి సరఫరాకు ఏర్పాట్లు చేయడం జరిగిందని ఇర్రిగేషన్ శాఖ



అధికారులు వివరిం చారు. పోలీసు కమీషనర్ సునీల్ దత్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ సత్యప్రసాద్, శిక్షణ కలెక్ట ర్లు మయాంక్సింగ్, యువరాజ్, ట్రాన్స్కో ఎస్.ఈ సురేందర్, ఇరిగేషన్ శాఖ ఎస్ఈ ఆనంద్ కుమార్ మిషన్ ఎస్.సదాశివకుమార్, భగీరథ ఇంట్రా ఇ.ఇ పుష్పలత, గ్రిడ్ ఇఇ వాణిశ్రీ, పబ్లిక్ హెల్త్ ఇ.ఇ రంజిత్కుమార్, మున్సిపల్ ఇ.ఇ కృష్ణ లాల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు సమావేశంలో పాల్గొన్నారు.

# మిర్చి మార్కెట్లో దళారీ దోపిడీని అరికట్టాలి

- ఖమ్మంలో మంత్రి తుమ్మల క్యాంప్ కార్యాలయం ముట్టడి
- న్యూడెమోక్రసీ, అఖిలభారత రైతు కూలీ సంఘం, జిల్లా కమిటీల డిమాండ్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

ఖమ్మం మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారి క్యాంపు కార్యాలయాన్ని ముట్టడిస్తున్న సిపిఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ,అఖిల భారత రైతుకు ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ముట్టడించటం జరిగింది ఈ సందర్భంగా అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న మాట్లాడుతూ గత ప్రభుత్వాలు రైతుల పట్ల నిర్లక్ష్యం వహించిందని జిల్లాలో రైతులు తిరగబడితే బేడీలు వేసి జైలుకు పంపిన చరిత్ర గత ప్రభుత్వానికి ఉన్నదని అదే తరహాలో కొత్త ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు వ్యతిరేక కార్యక్రమాల చేయవద్దని రైతులకు మద్దతు ధర



కల్పించి స్వామినాథన్ సిఫారసులను అమలు చేయాలని ఈ ప్రభుత్వాన్ని వారు కోరారు అదేవిధంగా సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసి రాష్ట్ర కార్యదర్శి వర్గ నాయకులు అవునూరి మధు మాట్లాడుతూ అఖిల భారత స్థాయిలో రైతాంగ ఉద్యమాలు ఒకపక్క జరుగుతా ఉన్నాయి ఎంఎస్పీ చట్టం తేవాలని రైతాంగానికి మద్దతు ధర కనీసం చింతాకు 30వెలు రూపాయలు నిర్ణయించాలని వారు అన్నార.అఖిలభారత రైతుకులి సంఘం రాష్ట్ర నాయకులు డేవిడ్ కుమార్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఎన్నికల ముందు ఇచ్చిన ఉచిత వాగ్దానాలను అమలు చేయాలని రైతాంగానికి రెండు లక్షల రుణమాఫీని తక్షణమే చేసి బ్యాంకుల ద్వారా కొత్త రుణాలను అందించాలని వారు అన్నారు సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ఖమ్మం జిల్లా కార్యదర్శి మందుల రాజేంద్రప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ జిల్లాల్లో రైతులు పండించిన పంటను ఖమ్మం మార్కెట్లోకి తీసుకొచ్చి అమ్ముకుంటున్నారు మార్కెట్లో ఉన్న వ్యాపారులు రైతులను నిలువునా దోపిడీ చేస్తూ మార్కెట్ మాయాజాలంతో రైతులు విలవిల కొట్టుకుంటున్నారు కింటామిర్చికి జెండా పాట 22 వెలు పాడితే అలా కొనకుండా దాన్ని 14 నుండి 16 వేల రూపాయలకు ఖరీదు చేస్తున్నారని రైతులుఅడిగితే వారి అతి తెలివిని చూపి రైతులను అనేక రకాల ఇబ్బందులకు గురి చేస్తున్నారని నియమ నిబంధనలు లేకుండా ఈ ప్రభుత్వాలు రైతులతో చెలగాటం ఆడుతున్నారు అని వారు అన్నారు . ఖమ్మం మార్కెట్లో జరుగుతున్న మధ్య దళారుల రూపంలో విచ్చలవిడిగా మాఫియా జరుగుతుంది కాంగ్రెస్ ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతుకూరి సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బద్దూరి వెంకటరామిరెడ్డి వై ప్రకాష్ ప్రజల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మంగ జిల్లా కార్యదర్శి వై జానకి జిల్లా నాయకులు ఐ వెంకన్న,జి రమేష్, సిపిఐ ఎంఎల్ న్యూడెమో ఖమ్మం నగర కార్యదర్శి పాముల మోహన్ రావు, ఎస్ కే సుబహాన్, శ్రీకాంత్, షబ్బీర్ ,ప్రసాద్,శ్రీనివాస రెడ్డి పేర %శీ% వెంకటేశ్వర్లు ఎల్లయ్య, పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి మస్తాన్ సర్వేందర్ సాయి తదితరులు పాల్గొన్నారు.



# బీసీలకు పెద్ద పీట వేసిందే బీఆర్ఎస్

- బడుగు నేతలకు రాజకీయ పదవులు కల్పించిన కేసీఆర్
- ఎన్ టీ రామరావు తర్వాత బీసీలను గౌరవించించి రాజకీయ అవకాశాలు కల్పించింది కెసిఆర్ మాత్రమే....
- రాజ్యసభకు వద్దిరాజు ను పంపి బీసీలకు సముచిత స్థానం కల్పించిన పార్టీ బీఆర్ఎస్

**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి**

బీసీలకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని, అత్యధిక రాజకీయ పదవులు ఇచ్చింది కూడా బీఆర్ఎస్సేనని ఆ పార్టీ నేతలు అన్నారు. ఖమ్మం తెలంగాణ భవన్ లో బీఆర్ఎస్ అనుబంధ బీసీ సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధుల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఖమ్మం జిల్లాకు చెందిన శ్రీవద్దిరాజు రవిచంద్ర గారికి రెండవ సారి రాజ్యసభ సభ్యుడిగా అవకాశం ఇచ్చిన పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖరరావుకి కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కూడా కేసీఆర్ వద్దిరాజు రవిచంద్రని మళ్లీ రాజ్యసభకు నామినెట్ చేయడం, బీసీల పట్ల పార్టీ చిత్తశుద్దని నిరూపించిందన్నారు. రవిచంద్రకి దక్కిన పదవి, ఉమ్మడి ఖమ్మం జిల్లా బీసీ బిడ్డలకు దక్కిన గౌరవంగా భావిస్తున్నామని పలువురు నాయకులు తెలిపారు. రవిచంద్ర గారు మొదటి నుంచి బీసీల ప్రతినిధి, బడుగుల గొంతుగా నిలబడ్డారని, వారిని కేసీఆర్ గుర్తించి పదవి ఇవ్వడం, మొత్తం బీసీ సమాజాన్ని గౌరవించినట్టుగా భావిస్తున్నామని తెలిపారు. బీఆర్ఎస్ పార్టీకి, కేసీఆర్ కి ఋణపడి ఉంటామని తెలిపిన బీసీ నాయకులు, ప్రజాప్రతినిధులు ఈ నెల ఏడవ తేదీన వద్దిరాజు రవిచంద్ర (గాయత్రిరవి)ని ఘనంగా సన్మానించాలని, కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుకి కృతజ్ఞత సభ నిర్వహించాలని తీర్మానించారు. ఖమ్మం బైపాస్ రోడ్డులో గురువారం సాయంత్రం నాలుగు (07-03-2024 సాయంత్రం 4 గంటలకు ) సభ నిర్వహిస్తున్నట్టు ప్రకటించారు. ఈ సభకు ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి బీసీ బిడ్డలు తరలివచ్చి, విజయవంతం చేయాలని పార్టీ పిలుపునిచ్చింది. పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల బీసీలు, నాయకులు ఈ సమావేశంలో పాల్గొంటారని బీసీ ప్రతినిధుల సమావేశం ప్రకటించింది. ఖమ్మం బీఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో జరిగిన ఈ సమావేశంలో పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎమ్మెల్సీ తాతా మధుసూదన్, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య, ఖమ్మం మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా పరిషత్ వైస్ చైర్ పర్సన్ ధనలక్ష్మి, నాయకులు ఎండి ఖమర్, ఉప్పల వెంకటరమణ, శీలంశెట్టి వీరభద్రం మరియు అన్ని మండల బీసీ నాయకులు పెద్దయెత్తున పాల్గొన్నారు.



# సీసీ రోడ్ ను ప్రారంబించిన కాంగ్రెస్ నాయకులు

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సిఫారస్ తో మంజూరైన నిధులతో మాటూరు గ్రామం లో సీసీ రోడ్లకు శంకుస్థాపన చేసిన క్లస్టర్ ఇంఛార్జిలు మధిర మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు దారా బాలరాజు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కర్నాటి రామారావు, మధిర మండలం మాటూరు లో తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం, విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క ద్వారా మంజూరైన ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో మాటూరు గ్రామంలో సిసి రోడ్లకు శంకుస్థాపన చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో మధిర మండల బీసీ సెల్ అధ్యక్షుడు చిలువేరు బుచ్చి రాములు మాటూరు గ్రామశాఖ అధ్యక్షుడు ఎక్కిటీల కృష్ణారావు మాజీ సర్పంచ్ కొంగల ప్రసాద్ రావు, పుట్టా పుల్లారావు, మాజీ ఉపసర్పంచ్ కాసి కోటేశ్వర రావు, మాటూరు గ్రామ ఎస్సీ శాఖ అధ్యక్షుడు కొంగల భాస్కరరావు, కోల శంకర్రావు, కపిలవాయి సత్యనారాయణ రాజు, కోల కృష్ణ, మేడిసెట్టి రామకృష్ణ, పాల్గొన్నారు.




# బెంగళూరు జాతీయ ఉద్యాన ప్రదర్శనలో పాల్గొన్నా జిల్లా రైతులు

**ఖమ్మం వ్యవసాయం, కెరటం న్యూస్**

మంగళవారం బెంగళూరులోని జాతీయ ఉద్యాన పరిశోధనా స్థానంలో మూడు రోజులపాటు జరిగే జాతీయ ఉద్యాన మేల 2024 దేశము నలమూలం నుండి 20 రాష్ట్రాలు మరియు ఈశాన్య రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున శాస్త్రవేత్తలు, ఉద్యాన అధికారులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యవసాయ మంత్రివర్యులు మంత్రి నాగేశ్వరావు ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లా నుండి రైతు నాయకుడు శ్రీ నల్లమల్ల వెంకటేశ్వరరావు గారి ఆధ్వర్యంలో 50 మంది అభ్యుదయ రైతులు మరియు రైతు ఉత్పత్తిదారుల సంఘాల రైతులు పాల్గొన్నారు. రేపటి కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్రంలోని వికారాబాద్ జిల్లా నుండి 100 మంది రైతులు పాల్గొన్నన్నారు. వివిధ రకాల కంపెనీ సంస్థల 230 రకాల స్టాళ్లను ఏర్పాటు చేశారు. దీనితోపాటు అనేక రకాల పండ్లు పూలు, కొత్త వంగడాలు సంబంధించిన క్షేత్ర ప్రదర్శన చేసినారు. రైతులు ఎన్నో తెలియని విషయాలను తెలుసుకొన్నారు మరియు కూరగాయలకు సంబంధించిన నాటు రకాలను నర్సరీ మొక్కలను కొనుగోలు చేయడం జరిగింది. ఈ నెలలో ఉద్యాన అధికారులు మరియు రైతులు పాల్గొన్నారు.ఉద్యాన ప్రదర్శనకు జిల్లా నుండి ఉద్యాన అధికారులు శ్రీ ఏ.వేణు, శ్రీ జి నగేష్ మరియు రైతులు శ్రీ నల్లమల వెంకటేశ్వరరావు, వెంపటి లక్ష్మి నారాయణ, నెల్లూరి వీరబాబు, జంగా రవీందర్ రెడ్డి ఉన్నారు.

## మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టీఎస్ యూటీఎఫ్

# క్రీడా పోటీలను నిర్వహించడం అభినందనీయం

**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి**

జ్యోతిబాపూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని మహిళా ఉపాధ్యాయులు బాలికా విద్య కోసం, సమాజ అభివృద్ధి కోసం కృషి చేయాలని మధిర మున్సిపల్ చైర్ పర్సన్ యం. లత అన్నారు. కుటుంబ, సమాజ బాధ్యతలను చూస్తూనే మహిళలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి. మహాత్మ జ్యోతిబా పూలే జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి తరం మహిళా ఉపాధ్యాయులు స్త్రీ అభివృద్ధి కోసం సమాజ శ్రేయస్సు కోసం కృషి చేసినప్పుడే మహిళా దినోత్సవానికి సార్థకత ఏర్పడుతుందని వారి స్ఫూర్తితో ఉపాధ్యాయులు ఆదర్శంగా నిలవాలని మధిర మున్సిపాలిటీ చైర్ పర్సన్ ఎం.లత అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని టీఎస్ యూటీఎఫ్ మధిర డివిజన్ ఆధ్వ ర్యంలో ఉపాధ్యాయులకు క్రీడా పోటీలను ఏర్పాటు చేసింది. క్రీడా పోటీల అనంతరం జిల్లా సబ్ కమిటీ సభ్యులు యం. కస్తూరిబాయి అధ్యక్షతన ఏర్పాటు చేసిన మహిళా సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, సామాజిక స్పృహ కలిగిన యూటీఎఫ్, మహి ళలకు క్రీడా పోటీలు ఏర్పాటు చేయడం అభినందనీ యమ న్నారు. ఈ సదస్సుకు మరొక అతిథిగా హాజరైన షిఫా హాస్పిటల్ వైద్యులు డాక్టర్ షహనాజ్ మాట్లాడుతూ, మహి ళలు ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని, వయసు రీత్యా వస్తున్న వ్యాధుల పట్ల అవగాహన కలిగి ఉండాలని చెబుతూ సర్వైకల్ క్యాన్సర్ గురించి అవగాహన కలిగి ఉండాలని, కాలానుగుణంగా వచ్చే మార్పులు గురించి మహిళా ఉపాధ్యాయులకు వివరించడం జరిగింది. అనంతరం క్రీడలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రధానోత్సవం జరిగింది. అంతకు ముందు మధిర ఉపాధ్యక్షులు యం. కస్తూరిబాయి స్థానిక డిగ్రీ కళాశాల ప్రాంగణంలోని స్టేడియం లో క్రీడా పోటీ లను ప్రారంభించారు. టీఎస్ యూటీఎఫ్ మధిర డివిజన్ ఆధ్వర్యంలో జరిగిన ఈ క్రీడా పోటీలలో యుటిఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగూర్ వలి, మధిర ఎర్రుపాలెం మండలాల అధ్యక్షులు ఏ వినోద్ రావు, బి నాగరాజు, ఉపాధ్యక్షులు ఎస్కే ఇబ్రహీం, ప్రధాన కార్యదర్శి ఈ వీరయ్య, కోశాధికారి బి చెన్నయ్య, కార్యదర్శి డి భాస్కరరావు, మహిళా కార్యదర్శిలు జిబిఎంఎస్ రాణి, కళా వతి, ప్రాంతీయ కార్యాలయం కోశాధి కారి డి భీమశంకర్ రావు, సీని యర్ నాయకులు టీఎస్ యుటిఎఫ్ పూర్వ జిల్లా కార్యదర్శి తాళ్లూరి ఆంజనే యులు, ఆల్ పెన్షనర్స్ జిల్లా నాయ కులు మీరా ఖాన్, మహాత్మా జ్యోతిబా పూలే గురుకుల పాఠశాలల రాష్ట్ర ఉపాధ్య క్షులు ఎస్ స్వర్ణలతలి తదితరులు పాల్గొ న్నారు. ఈ క్రీడా పోటీలకు పిఈటీ లుగా వ్యాయామ ఉపాధ్యాయులు వై చిన్ని, చైతన్య. మహిళలకు కేరమ్స్, స్పూన్-మార్బుల్, టెన్నికోయిట్, మ్యూజికల్ చైర్స్, తదితర క్రీడా పోటీలను నిర్వ హించి బహుమతులను అందజేశారు.



